
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 20-11-2025 పేజీలు : 12



కరీంనగర్ బ్యూరో, నవంబరు 19: యాసంగి సీజన్ మొదలైనా ప్రభుత్వం రైతు భరోసాపై స్పష్టత ఇవ్వడం లేదు. ఈ యేడాది వానాకాలం సీజన్‌లో అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతినడంతో సాగు కోసం చేసిన అప్పులను రైతులు తిరిగి చెల్లించలేకపోయారు. దీంతో కొత్తగా అప్పులు పుట్టని దుస్థితి ఏర్పడింది. యాసంగి సీజన్ ప్రారంభమైనా చేతిలో డబ్బులు లేక పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. పెట్టుబడి ఖర్చుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా రైతులకు అండగా ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తోంది. ఎకరాకు రెండు పంటలకు కలిపి రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. బడ్జెట్ సమస్య కారణంగా ఎకరాకు రూ.12 వేలకు తగ్గించింది. ఈ వానాకాలం సీజన్‌లో తొలుత ఎకరం లోపు, తర్వాత ఎకరం, రెండెకరాలు, మూడు, నాలుగు, అయిదు, ఆపైనా పరిమితి లేకుండా అందరికీ రైతు భరోసా అందించింది. పెట్టుబడి సాయం అందడంతో రైతులు వానాకాలం పంటలను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈసారి యాసంగి సీజన్‌లో ఆదుకుంటుందని గంపెడాశతో ఉన్నారు.



# రైతు భరోసా అందేదెన్నడో ?

## హిందుత్వమే నా శ్వాస...

- తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాంలి
- పంచాయతీల అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే
- కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు
- బీజేపీకి ఓటేసి గెలిపిస్తేనే పంచాయతీలు బాగుపడతాయి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

12



## అస్తవ్యస్తంగా డబ్బులు రోడ్డు నిర్మాణం

రెండు ఇంచులు కూడా లేని లాల పల్లె బీటీ రోడ్డు

అధికారుల పర్యవేక్షణలోపమే కారణం అంటున్న గ్రామ ప్రజలు

12



# నూతన గ్రామపంచాయతీలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్ నవంబర్19 (ప్రజాజ్యోతీ):** మానకొండూర్ మండలం లోని గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్, వన్నారం గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను మానకొండూర్ ఎం ఎల్ ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. 20లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన నూతన గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన కీ.శే.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ద్యావనపల్లి తిరుపతిరావు సతీమణి ద్యావనపల్లి సరోజినీ దేవి ప్రధాన రహదారి సమీపంలో గ్రామ నడి సెంటర్ లో నాలుగు లక్షల రూపాయల విలువైన రెండు గంటల భూమి విరాళంగా ఇచ్చారు. భూదాత సరోజినీదేవి ని ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ కవ్వంపల్లి అభినందించారు. గ్రామానికి వచ్చిన కవ్వంపల్లికి గ్రామస్తులు శాలువాలు కప్పి పూల బోకేలు అందించి ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు ఉపాది హామీ నిధులతో చేపట్టి పూర్తయిన శంషాబాద్ గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎం ఎల్ ఏ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. గట్టుదుద్దెనపల్లి గ్రామ పంచాయతి నూతన భవన నిర్మాణానికి మంజూరైన ఈజీఎస్ 20లక్షల నిధుల పనికి ఎం ఎల్ ఏ శంకుస్థాపన చేశారు. వన్నారం గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ గట్టుదుద్దెనపల్లి ఎంపీటీసీ పరిధిలోకి వచ్చే గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్,వన్నారం గ్రామాల నూతన గ్రామ పంచాయతి భవనాల నిర్మాణానికి ఒక్కొక్క గ్రామ పంచాయతి కి 20లక్షల చొప్పున 60 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించిన మానకొండూరుశాసనసభ్యుడుడాక్టర్కవ్వంపల్లి సత్యనారాయణకు సీనియర్ సిటిజన్ పోలాడి రామారావు సభా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవింద్రాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, సీనియర్ సిటిజన్ పొలాడి రామారావు, ప్రత్యేక అధికారి వెంకన్న, తహసిల్దార్ విజయ్ కుమార్, పి ఆర్ డిప్యూటి ఈ ఈ రవి ప్రసాద్, ఎంపిడిఓ వరలక్ష్మి, ఎంపీఓ సతీష్ రావు, పంచాయతీ కార్యదర్శి ప్రసూన, మాజీ సర్పంచ్ లు పెంచాల రాజయ్య, బాకారపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చలిగంటి ఓదెలు, మాజి ఎంపీటీసీ లు గంగుల రవి, ఆకుల నర్సింగారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాకారపు రమేష్, యాదవ సంఘం అద్యక్షుడు బనుక తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాల్లపల్లి కొమురయ్య, మాజి ఉప సర్పంచ్ లు బాకారపు తిరుపతి, రెమిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లికి కేటాయించిన గురుకుల పాఠశాలను బోయినపల్లిలోనే కొనసాగించాలి

### బీఎస్పీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి



**బోయిన్పల్లి నవంబర్ 19( ప్రజా జ్యోతి ):** గత పది సంవత్సరాల క్రితం మంజూరైన బోయినపల్లికి కేటాయించిన గురుకుల పాఠశాలను బోయినపల్లిలోనే కొనసాగించాలని బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా మంజూరైన సంవత్సరం రుక్మాపూర్ లో ఉండడం జరిగింది అదేవిధంగా మరి విలాసాగర్ లో నాలుగు సంవత్సరాలు ఉంచడం జరిగింది మళ్లీ తదనంతరం వేములవాడకు ఈ గురుకుల పాఠశాలను షిఫ్ట్ చేసి దాదాపుగా అక్కడ ఐదు సంవత్సరాలు కావస్తుంది . ఇప్పుడు మళ్లీ కొత్తగా ఒక పది రోజుల్లోపు మళ్ళీ గంగాధరకు షిఫ్ట్ అయితా ఉన్నది. అంటే ఈ యొక్క అధికారులను కానీ ఎమ్మెల్యేగారిని గాని ప్రజాప్రతినిధులను గాని మేము ప్రశ్నిస్తా ఉన్నాం. మరి బోయినపల్లిలో మీకు పక్క భవనాలు దొరుకుతలేవా పక్క భవనాలు చూడడానికి మీకు వీలైత లేదా. దీని మీద తప్పకుండా ఆలోచించాల్సిందిగా దృష్టి పెట్టాల్సిందిగా బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి కోరారు. అదేవిధంగా మరి అందులో పని చేసే ఉపాధ్యాయులకు మరి మెరుగైన సౌకర్యం కల్పించడం కోసం మీరు ఈ గురుకుల పాఠశాలను మరి షిఫ్ట్ చేస్తున్నారని చెప్పి ఆయన ప్రశ్నించారు. ఇంతకుముందు ఒకసారి ఈ గురుకుల పాఠశాల కోసం స్థల పరిశీలన చేయడం జరిగింది మరి వీలైతే అందులోనే ఈ గురుకుల పాఠశాలను అక్కడే పక్కా భవనం నిర్మించి బోయినపల్లికి గురుకుల పాఠశాలను సౌకర్యం కల్పిస్తే మరి బోయినపల్లికి నిత్యం రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది అదేవిధంగా నిత్యము ప్రజలకు అందుబాటులో గురుకుల పాఠశాల ఉంటది. లేదంటే బోయినపల్లిలో ఉన్నటువంటి హైస్కూల్ ప్రాంగణం కూడా మరి అందులో మెయింటినెన్స్ చేపిస్తే అక్కడ కూడా గురుకుల పాఠశాల నడవడానికి అవకాశం ఉంది అది కాదనుకుంటే నర్సింగాపూర్ లో ఉన్నటువంటి పాఠశాలలో కూడా సౌకర్యం కల్పించేందుకు వీలుగా ఉంది. దీని మీద ఆలోచించాల్సిందిగా ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గోదావరిఖని , నవంబర్ 19(ప్రజా జ్యోతి) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భారతీయ జీవిత బీమా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం స్థానిక కవిత టాకీస్ సమీపంలోని ఎల్ఐసి ఆఫీస్ లో జరిగిన కార్యక్రమానికి కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూజీవిత ఎల్ఐసి దేశంలోనేఅగ్రగామిసంస్థఅని,కోట్లాదికుటుంబాలకుఆర్థికభద్రతన ు అందించేప్రజలనమ్మకసంస్థగాఎల్ఐసినిలిచిందన్నారు. ఈకార్యక్ర మం లో అధి కా రు లు బట్టా రి ఆం జ నే యు లు , కట్టా శ్రీనివాస్,శంకరయ్య,బత్తుల మహేష్,వర్ధినేని అవినాష్ రావు,శివకుమార్,వికాసాధికారులు ఎల్వి రమణారెడ్డి,పి.రవీందర్ రెడ్డి, పి.శ్రీనివాస్,డి.లక్ష్మారెడ్డి,ఏజెంట్ల సంఘం నాయకులు జనగామసదయ్య,కటకంసతీష్,అంబాలబాబు,చింతలశ్రీనివాస్,జె.వి.రమణారావు,గుడికందులరవి,భాస్కర్లకుమారస్వామి,ఎస్.రమేష్,చింతంశ్రీనివాస్,మిట్టసత్యం,కందులశ్రీనివాస్,ఐ.శ్రీనివాస్,వి.తిరుపతిరెడ్డి,ఆర్.రవి,పి.నగేష్,కే.శ్రీధర్,ఎండి నిజాముద్దీన్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కోనరావుపేట: నవంబర్.19(ప్రజా జ్యోతి):** కొనరో పేట మండలం కనగర్తి గ్రామంలో రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ



విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన 71 మంది లబ్ధిదారులకు 26 లక్షల 14 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా ఫ్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య ఎంపీడీవో స్నిగ్ధ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాల కు పరామర్శ

### మాజీ .ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 19. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. సెంచు. గూడెంకు .చెందిన. లక్ష్మయ్య.సుధాటి. రమ.లు. ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను. మాజీ. ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. బుధవారం రోజున. పరామర్శించి. సంతాపం వెలబుచ్చారు. చెంచు లక్ష్మయ్య. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన వెంట. వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్. సబ్బని రాజమల్లు. మాస్టర్ సంఘం జిల్లా అధ్యక్షుడు. దంతనపల్లి ధర్మయ్య. మాజీ .ఎంపీటీసీలు. పొట్యాల మొండయ్య. బంగారు లావణ్య రమేష్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈయన గంటి రవి .తాంద్ర సురేష్. తదితరులు ఉన్నారు.

# ఆడపిల్ల దేశానికి గర్వకారణం

### సాంస్కృతిక కళాకారులచే బాల్యవివాహాలపై అవగాహన

**ధర్మారం,నవంబర్19(ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల్య వివాహాలు నిరోధించడంపై




జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో వివిధ రూపాలలో అవగాహన కా ర్య క్ర మా లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాధికారథ కోఆర్డినేటర్ దయ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1వతేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున ధర్మారం మండలంలోని పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాలలో సాంస్కృతిక కళాకారులు మొబైల్ క్యాంపెనింగ్ చేస్తూ బాల్య వివాహాలపై ప్రజలకు పాటల రూపంలో వివరిస్తూ వారికి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. బాల్యవివాహాలు ప్రోత్సహించడం,చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహాలపై పాటల రూపంలో అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బ్లాండినఅంగన్వాడిటీచర్లువరలక్ష్మి,రొక్కం.మలిత,కళాకారుడుఅశోక్,ఉపేంద్ర,ఏఎన్ఎంలక్ష్మి,ఆశాకార్యకర్తలుజలజ,సరిత,మహిళలు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# హలో మాల - చలో ఢిల్లీ

**- రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం**

**- జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజన్న సిరిసిల్లా జిల్లా ఇంచార్జ్, మేడి అంజయ్య**

**బోయిన్పల్లి నవంబర్ 19 (ప్రజా జ్యోతి ):** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్ మూలే, చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్ బుధవారం బోయినపల్లి, మండల అధ్యక్షులు ర్యాకం రాజేష్ , బోలుమాళ్ళ శంకర్ గారి ఆధ్వర్యంలో, కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు, మండల మాల సభ్యులు కాడే భాస్కర్, నీరటి ప్రదీప్ కుమార్, యాద రామస్వామీ, మందాల వంశీ, జంబూక ఆనంద్, మండల నరేష్, యాద ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## కారుని ఢీ కొట్టిన లారీ పోలీసులకు ఫిర్యాదు

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 19(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అంద చంద్రయ్య మంగళవారం రోజు తన షిఫ్ట్ కార్ లో పని నిమిత్తం సిరిసిల్ల కి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రాత్రి పది గంటల సమయంలో హరిదాస్ నగర్ గ్రామ శివారులో చేరుకునే సరికి ఒక గుర్తు చేలియన్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడుపుకుంటూ వచ్చి మా కారును ఢీకొట్టగా మందు భాగము టైరు ధ్వంసం అయిందని ఎలాంటి గాయాలు అట్టి లారీ డ్రైవర్ ని గుర్తించి తగు న్యాయం చేయమని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయక ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




## రుక్మాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ లో స్వయం పరిపాలన దినోత్సవం

**చొప్పదండి, నవంబర్ 19(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ ,రుక్మాపూర్ లోస్వయం పరిపాలన దినోత్సవం బుధవారంఘనంగానిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తూ ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు బహుమతి ప్రధానం చేశారు. నేటి బాలురే రేపటి పౌరులని, క్రమశిక్షణతోకూడినవిద్యబోధననుఅభ్యసించాలనివిద్యార్థులనుకోరారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుపసుపునూరిశ్రీధర్,సముద్రాల అంజయ్య, గట్టు శ్రీ వాణి, సంగనభట్ల సురేందర్, మాధవరపు శారద, సుంకే ఉమాదేవి, బండ పెల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# మండలంలో తాళ వేసున్న ఇండ్లను అదనుగా చూసి చోర బడుతున్న దొంగలు

**దొంగల బేడదలతో భయబ్రాంతుల్లో మండల ప్రజలు**




**ముత్తారం, నవంబర్,19 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తాళం వేసి ఉన్న ఓరుగంటి రవీందర్ రావు ఇంట్లో గుర్తు తెలియని దొంగలు మంగళవారం అర్ధరాత్రి చొరబడినట్లు సమాచారం. ప్రస్తుతం రవీందర్ రావు హన్మకొండలో నివాసముంటుండగా, వారం రోజులకు ఒకసారి ఇక్కడికి వచ్చి వెళ్తుంటాడు. రోజూ తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు ఇదే అదునుగా భావించి తాళం పగలగొట్టి ఇంట్లో సొ రపడ్డారు ఈ విషయాన్ని ఇంట్లో పని చేసే వ్యక్తి బుధవారం గమనించి తాళాలు పగలగొట్టిన విషయాన్ని పక్క బంధువులకు తెలుపగా వారు వచ్చి చూసి పోలీసులకు, ఇంటి యజమాని రవీందర్రావుకు సమాచారం అందించారు. పోలీసు వారు క్లోస్ టీమ్ తో రంగంలోకి దిగి ఇచ్చిన సమాచారం మేరకు దర్యాప్తు ప్రారంభించరు. దొంగలు విలువైన వస్తువుల కోసం వెతికినట్లు ఇంట్లోని సామాన్లు చిందరవందరగా పడేసినట్లు. విలువైన వస్తువు ఏమీ దొరకకపోవడంతో దొంగలు వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు క్లూస్ టీంతో ఆధారాలను సేకరిస్తున్నారు. రవీందర్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు కృషి చేసిన మహనీయురాలు ఇందిరమ్మ

# కాంగ్రెస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్

**- ఘనంగా ఇందిర గాంధీ జయంతి వేడుకలు**

**గంగాధర నవంబర్ 19:(ప్రజాజ్యోతి):** గంగాధర మండల కేంద్రంలోని ప్రజా కార్యలయంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నమస్కరించి, ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలద్యక్షుడు పురమల్ల మనోహర్ మాట్లాడుతూ...ఉక్కు మనిషిగా పేరుపొందిన భారత మొదటి మహిళా ప్రధనమంత్రి గా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల ప్యాక్స్ చైర్మన్ వెలిచాల తిరుమలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మాజీ జెడ్పీటీసీ గునుకొండ బాబు, మాజీ ఎంపీపీలు పడితపల్లి కిషన్, రాజగోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి



దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రోమాల రమేష్, మాజీ ఎంపిటిసి నగేష్, మాజీ సర్పంచ్ రేండ్ల రాజి రెడ్డి,కార్యదర్శి ఏమిరెడ్డి నాగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , మంత్రి మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడాల రాజన్న,బూరుగు గంగన్న, అజయ్ రావు, మహేష్ , జితేందర్ ,వినోద్ ,లక్ష్మణ్,వంగల శ్రీనివాస్, ఆనంద్, అశోక్, రాజు ,హరీష్ కనకట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ టౌన్, నవంబర్ 19( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని మానేరు రివర్ ఫ్రంట్ లో అవినీతి,అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని, జిల్లాలోని ఇతర సమస్యలపై సిపిఐ సీనియర్ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బుధవారం హైదరాబాద్ లో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ నగరంలో మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల పేరుతో గత ప్రభుత్వం రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అందులో టూరిజం శాఖ 100 కోట్లు అలాగే నీటిపారుదల శాఖ 100 కోట్ల రూపాయల నిధులు విడుదల




చేసిందని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మానేరు రివర్ ఫ్రంట్ పనుల నిర్మాణాన్ని చేపట్టి,ఆ నిర్మాణ పనులను పూర్తి చేయుటకు టిఆర్ఎస్ నాయకుల అనుచరులకు అప్పగించి పూర్తి చేయకపోవడం వల్ల రివర్ ఫ్రంట్ లో చేసిన పనులు నాణ్యత ప్రమాణాలు లోపించాయని ఆ పనులు పూర్తిగా దారులకు కొంత బిల్లులు చెల్లించినప్పటికీ నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయనే విషయాన్ని సీఎం దృష్టికి వెళ్లినట్లు వెంకటరెడ్డి తెలిపారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడిని ఖండించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**రాజన్న సిరిసిల్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి ) :**
వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై బుధవారం జరిగిన దాడిని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగి పై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడారు.



ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ సోదరులపై దాడి ఉపేక్షించేది లేదని మంత్రిపొన్నంప్రభాకర్హెచ్చరించారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రిపొన్నం ప్రభాకర్ మనోధైర్యాన్ని ప్రకటించారు.

# ఇల్లందకుంట లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**జమ్మికుంట,నవంబర్19 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు. రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్ యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి అని దేశానికి గొప్ప సేవలు అందించిన ఘనత ఆమెది అని తెలిపారు. ఇందిరా గాంధీ గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, పెద్ది శివ కుమార్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, జిల్లెల తిరుపతి రెడ్డి, గోడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, బొమ్మ శ్రీనివాస్, కిషన్ రెడ్డి, మూడెత్తుల మల్లేశం, గోపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మీస రాజయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, బైరెడ్డి కొండల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా సభ్యునిగా గడ్డి శ్రీనివాస్ ఎన్నిక

**జమ్మికుంట, నవంబర్18 ( ప్రజాజ్యోతి ):** ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు మంగళవారం కరీంనగర్ లో నిర్వహించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గా భాషవేణి మల్లేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. ఇల్లందకుంట మండల గడ్డివానిపల్లి కి చెందిన గడ్డి శ్రీనివాస్ యాదవ్ ని జిల్లా డైరెక్టర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.. గొర్రెల పెంపకం దారుల హక్కుల కోసం పోరాడుతూ, అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘ సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు.



# భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

### గరీబ్ హటావో నినాదంతో పేదరిక నిర్మూలన చేసిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

**ముత్తారం, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** మండలంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళం అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడారు దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అన్నారు. ప్రధానిగా ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణ చేసి ప్రజలకు లావాదేవీల సదుపాయం కల్పించారని, భూ సంస్కరణతో భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ చేశారని, గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం పాటు పడ్డారని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ బుచ్చం రావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, సీనియర్ నాయకులు తాటిపాముల శంకర్, సింగనవేన సమ్మయ్య, గుడికొండల్ రెడ్డి, ముత్తారం మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనుము ప్రశాంత్, అనిత్ తదితరులున్నారు.

# బడి బయట పిల్లల కొరకు సీఆర్పీల ద్వారా ప్రత్యేక సర్వే.బడి బయట ఉన్న పిల్లల వివరాలు తెలియజేయండి

### ధర్మారం విద్యాధికారి పోతు ప్రభాకర్

**ధర్మారం,నవంబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్):** పాఠశాల బయట ఉన్న పిల్లల వివరాలను నిజాయితీగా తెలియజేయాలని ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ధర్మారం మండలం విద్యాధికారి పోతు ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల బయట ఉన్న బడి ఈడు పిల్లల గుర్తింపు కోసం ప్రత్యేక సర్వే చేపట్టడం జరిగిందన్నారు. బడి ఈడు పిల్లల కోసం ప్రత్యేక విద్య కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు.ప్రాథమిక స్థాయి, సెకండరీ స్థాయి అనగా 6 సం. నుండి 19సంవత్సరాల పాఠశాల బయట పిల్లలను గుర్తించి చదువుకు దూరమైన




కారణాలు తెలుసుకొని వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించి విద్యా ప్రవాహంలోకి చేర్పించడం దీని యొక్క ముఖ్య ప్రధాన లక్ష్యం అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు నవంబర్ 20వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు ఇంటింటా తిరుగుతూ సర్వే నిర్వహిస్తారని అన్నారు.ఈ సర్వే కొరకు కొండ కవిత ధర్మారం కాంప్లెక్స్,దీటి శ్రీలత దొంగతుర్తి కాంప్లెక్స్,బట్టు కుమారస్వామి కటికనపల్లి కాంప్లెక్స్,ఎదుల్ల ప్రేమ్ సాగర్ పత్తిపాక కాంప్లెక్స్ లలో సర్వే చేయుటకు సీఆర్పీలను నియమించినట్లు ఆయన తెలిపారు.

# నేడే జక్కుల చెరువు వద్ద కార్తీక దీపోత్సవం

### శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాములు రాక

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 19( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి జక్కుల చెరువు వద్ద శ్రీ రాచర్ల రఘురామశర్మ మరియు రాచర్ల విశ్వనాథ్ శర్మ వారికే కోటి దీపోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం ఐదు గంటలకు జక్కుల చెరువు గంగా హారతి తో పాటు నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కాగలరని బొప్పాపూర్ భక్తమండలి ,గొల్లపెల్లి గీతా మందిరం భక్తమండలి, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### కోనరావుపేట చందుర్తి మండలాల్లో కొనుగోలు కేంద్రాల పరిశీలనలి

**కోనరావుపేట:నవంబర్. 19(ప్రజాజ్యోతి):** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, కట్టలింగంపేట, లింగంపేట, సనుగుల, కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండా, భూక్యా రెడ్డి తండా, గొల్లపల్లి, గోవిందరావుపేట తండా, జై సేవాలాల్ తండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.



# ఎన్ఐసి కి ఖని విద్యార్థిని ఎంపిక

### అభినందించి కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్

**గోదావరిఖని , నవంబర్ 19(ప్రజా జ్యోతి):** నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్ఐసి)కు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కాం(సిఏ) తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దుర్గం మహేశ్వరి ఎంపికైంది.బుధవారం కళాశాలలో జరిగిన అభినందన సభకు విద్యా జాయింట్ డైరెక్టర్,ప్రొఫెసర్ డి.ఎస్ఆర్ రాజేంద్ర సింగ్ హాజరై మహేశ్వరుని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 22 నుంచి 28 వరకు గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ లో జరగనున్న 7రోజుల నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (జాతీయ సమైక్యత శిబిరం) కు మహేశ్వరి హాజరు కానున్నట్లు చెప్పారు.అధ్యాపకులు అనునిత్యం విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ అవసరమైన సూచనలు,సలహాలుఅందిస్తూముందుకునడిపించడంఅభినందనీయమన్నార ు.భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని సూచించారు.సామాజిక సేవాకార్యక్రమాలలో పాల్గొని మానసిక వికాసాన్ని,ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.సాంబశివ రావు,శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్డా. ఈ.మనోహర్,ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంఆఫీసర్లుడా.ఏం.నరేష్, డా.డి.కిరణ్మయి పాల్గొన్నారు.



# ఆర్ టి సి సమీక్షా సమావేశం



**కరీంనగర్ టౌన్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, కరీంనగర్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోలకు చెందిన విలేజ్ బస్ ఆఫీసర్లతో కరీంనగర్ ఆవరణలోని సమావేశ మందిరములో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శబరిమలై, యాత్రాదానం, బస్ ఆన్ కాంట్రాక్టు విధానములో వారిచే బుక్ చేసిన బస్సుల వివరాలు సమీక్షించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ రానున్న రోజులలో విలేజ్ బస్ ఆఫీసర్లు శబరిమలై, యాత్రాదానం, బస్ ఆన్ కాంట్రాక్టు పద్ధతిలో ఎక్కువ బస్సులు బుక్ చేయించి సంస్థకు అధిక ఆదాయం చేకూర్చాలని సూచించారు.అనంతరం ప్రతి ఒక్క డిపోలో ఎక్కువ సంఖ్యలో ప్యాకేజి టూర్లు, బస్ ఆన్ కాంట్రాక్టు పై బస్సులు బుక్ చేయించిన విలేజ్ బస్ ఆఫీసర్లకు రీజనల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ మిగతా విలేజ్ బస్ ఆఫీసర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ఎక్కువ సంఖ్యలో బస్సులు బుక్ చేయించాలని సూచించారు.ప్రశంసా పత్రమును అందుకున్న వారిలో కె.ఆర్. రెడ్డి, గోదావరిఖని, పి.ఎస్. గౌడ్ , హుస్నాబాద్, ఆర్.డి. రెడ్డి, హుజురాబాద్, జి. మనోహర్, రాజు, కరీంనగర్ – 1,ఉమాదేవి, కరీంనగర్– 2, పి. శ్రీనివాస్, మంథని, పి. భీంరాజం, జగిత్యాల, పి.ఎల్. నారాయణ, రమేశ్, కోరుట్ల, బి. సంతోష్, సిరిసిల్ల, శ్రీనివాస్ యాదవ్, వేములవాడ వున్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ ఆర్. జ్యోత్స్న పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో కేటీఆర్ కు ఆటో డ్రైవర్ల పాలాభిషేకం

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ని ఆటో స్టాండ్ వద్ద బుధవారం ఉదయం వినూతన దృశ్యం చోటు చేసుకుంది .సామాజిక సేవలో ఎల్లప్పుడు



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా స్థానిక ఆటో డ్రైవర్ లో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల కోసం వ్యక్తిగత ఖర్చులతో బీమా సౌకర్యం. ... రోజువారి జీవనోపాధి కోసం కష్టపడే ఆర్థికంగా వెనుకబడిన ఆటో డ్రైవర్లకు ప్రమాద సంకేతాలు సమయములో రక్షణ ఉండాలని భావంతో కేటీఆర్ స్వయంగా ముందుకు వచ్చారు తన సొంత నిధులతో వ్యక్తిగత ప్రమాద బీమాను చెల్లించి అనేకమంది ఆటో కార్మికులకు భద్రత కవచాన్ని అందించారు. ప్రమాద సమయంలో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే ఈ బీమా పథకం వల్ల చాలామంది ఆటో డ్రైవర్లు నిశ్చింతగా జీవనోపాధి కొనసాగించే పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో కృతజ్ఞత కార్యక్రమం.బుధవారం రోజు ఎల్లారెడ్డిపేట ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా కలిసి కేటీఆర్ ఫోటో అలంకరించి పాలు పోసి క్షీరాభిషేకం నిర్వహించారు. అలా గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఆటో కార్మికులు మాట్లాడుతూ సాధారణ ఆటో డ్రైవర్ సమస్యలు ఎవరు పట్టించుకోని ఈ రోజుల్లో మా కోసం కేటీఆర్ సొంతగా ఇన్సూరెన్స్ చేయడం విశేషం ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్న మా కుటుంబాలకు ఇది గొప్ప రక్షణ ఈ సేవ జీవితం పొడవున గుర్తింపు పోతుందని వారు తెలిపారు.

# ముస్తాబాద్ లో అక్రమ జ్యువెలరీ దుకాణంపై స్వర్ణకారులు ఎంపీడీవో కు ఫిర్యాదు

**ముస్తాబాద్,నవంబర్ 19( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల స్వర్ణకారులు తాసిల్దార్ ఎంపీడీవో గ్రామ కార్యదర్శి కి ముస్తాబాద్ లో ప్రభుత్వ అనుమతులు లేకుండా మార్వాడి జువెలరీ షాప్ పై చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ మండల స్వర్ణకారులు అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణంలో ప్రభుత్వ అనుమతులు ఇలాంటి పత్రాలు లేకుండా ఏర్పాటుచేసిన జువెలరీ షాప్ పై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ట్రేడ్ లైసెన్స్ . పాన్ బ్రోకర్. పత్రాలు లేకుండా గత కొన్ని నెలల నుండి షాపు నడిపిస్తున్నాడు ఇట్టి షాపు వల్ల స్వర్ణకారుల ఉపాధి దెబ్బతింటుందని అన్నారు గతంలో పలుమార్లు జువెలరీ షాప్ తొలగించాలని కలెక్టర్ కు మండల అధికారులకు నాయకులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ మాకు న్యాయం జరగలేదు.. కొద్ది రోజుల క్రితం జులరీ షాప్ ప్రాన్ బోకర్ లైసెన్స్ లేకుండా బంగారం తనక పెట్టుకున్నాడని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో



ఫిర్యాదు చేయగా షాప్ కేస్ నమోదు అయినట్లు వివిధ పత్రికలలో సోషల్ మీడియాలో ద్వారా తెలిసింది ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నడిపి స్తున్న షాప్ పై చర్యలు తీసుకోవాలని స్వర్ణకారు కోరారు. ఈకార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు చింతోజి బాలయ్య. చింతోజి శ్రీనివాస్. నారోజు రాజు. గూడూరి నాగరాజ్. నవీన్. అమర్.బ్రహ్మచారి. రవి. సత్యం అనిల్. సతీష్. శంకర్ చారి స్వర్ణకారులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో ఈశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**ముస్తాబాద్,నవంబర్ 19( ప్రజా జ్యోతి):** గూడెం గ్రామంలోని ఈశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ఉదయం 7 గంటలకు శంకుస్థాపన విధి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెన్నెల రుద్రమణి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, సంఘ అధ్యక్షులు చిట్నేని అంజన్‌రావు, కుంట రవి, బొప్ప దేవయ్య, శ్రీనివాసరావు, బొప్ప విష్ణు, వెంకటరమణ, శ్రీధర్, గిరి, రాజాం, నరసయ్య, అంజయ్య, వెంకన్న, ఎల్లం రమేష్, ఎల్లం శంకర్, మల్లేశం, బాలయ్య, నారాయణ, రాజు, మహేష్, బుదయ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.ఈశ్వరస్వామి పునర్నిర్మాణ శంకుస్థాపనకార్యక్రమానికిహాజరైన గ్రామస్తులందరికీ నిర్వాహకులు



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముస్తాబాద్ లో కేటీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

**బిఆర్ఎస్ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ ఆధ్వర్యంలో**

**ముస్తాబాద్, నవంబర్19(ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐదు లక్షల రూపాయలు పార్టీపరంగా వ్యక్తిగతంగా కడతానని భరోసా ఆటో డ్రైవర్లకు కల్పించారు, ఈ సందర్భంగా ముస్తాబాద్ పట్టణంలోని మండల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ బొంపెల్లి సురేందర్ రావు, ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ కలిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, అనంతరం జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియంను తానే చెల్లిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు అని తెలిపారు,ఆటో అన్నలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిన రూ. 24 వేల బాకీ వెంటనే



చెల్లించాలని ధ్వజమెత్తారు.సిరిసిల్ల జిల్లాలో ఉండే ఆటో డ్రైవర్లు దాదాపు 5,000 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టడం లేదు కాబట్టి, పార్టీ తరపున వ్యక్తిగతంగా నేను కట్టిస్తాను అని కేటీఆర్ ప్రకటించారు. అని తెలిపారు,

# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**చొప్పదండి ,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** భారతదేశ ఉక్కు మహిళ, తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితుల్లో కూడా దేశాన్ని సమర్థంగా పరిపాలిస్తూ, గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న దృఢ సంకల్పంతో పరిపాలన సాగించారని అన్నారు. ఆమె హాయంలోనే బ్యాంక్ ల విలీనంతో పాటు ఎన్నో సంస్కరణలు చేపట్టారని తెలిపారు. ఇప్పటికీ దేశంలో ఆమె ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేస్తున్నారు అంటే ఆమె దూరదృష్టి చాలా




గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి

### -అర్హులైన మహిళలకు అందజేయాలి- ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి

### -హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్, ప్రతినిధి నవంబర్ - 19 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను కేటాయిస్తున్నామని చెప్పారు. 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. **చీరల పంపిణీకి ప్రణాళిక:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇందిరా మహిళా చీరల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నియోజకవర్గానికి, మండలానికి, గ్రామానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాలకు చీరలు తరలించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివరాలు సేకరించి, అర్హులైన మహిళలకు చీరలు ఇవ్వాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీపీఓ శర్ఫుద్దిన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దళ్లను అదుపులో ఉంచండి ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు



**రాజన్న సిరిసిల్ల వాటిని నవంబర్ 19 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మానేరు వాగు పక్కనే ఉన్నప్పటికీ ప్రతిరోజూ ఇసుకకు అనుమతులు లేకపోవడం తో, ఇసుకకు అధిక ధరలు పెరిగి, లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని భవన నిర్మాణ కార్మికులు సైతం ప్రతిరోజూ పనులు దొరకక డబ్బులు లేక వారు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రతిరోజూ ఇసుక అనుమతులు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మానాలు, ఇతర నిర్మానాలు జరిగి కార్మికులకు సైతం పనులు లభించేలా చూడాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద. సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, అధ్యక్షులు అజ్జ. వేణు, ఒడ్డెపెల్లి. లక్ష్మన్, మంత్రి. చంద్రయ్య, మంచికట్ల. రమేష్, గడ్డం. మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్




**ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్ కే సాబేర బేగం పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 15 లక్షల 61 వేల రూపాయల చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ కింద వివిధ గ్రామాలలో అందించడం జరుగుతుందన్నారు .ప్రజల ఇబ్బందులు తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీని కూడా 10 లక్షల వరకు ఇస్తున్నామన్నారు .అదేవిధంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా తక్షణ వైద్య సహాయం కోసం ఎల్ఓసి లను కూడా అందిస్తున్నామని అన్నారు. వైద్యం చేయించుకున్న తర్వాత ఆరు నెలల లోపు మెడికల్ బిల్లులను అప్పగిస్తే వాటిని సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపిస్తామన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేకే మహేందర్ రెడ్డి వైద్య పరంగా అన్ని రకాల సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి జాఫర్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్ దొమ్మాటి రాజు పాల్గొన్నారు.

## వధూవరులకు కేటీఆర్ ఆశీర్వాదాలు



**ముస్తాబాద్, నవంబర్ 19( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు చెక్కపెల్లి ఆంజనేయులు రమ్య దంపతుల రిసెప్షన్ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు పార్టీ నాయకులు తెలిపారు కొత్త దంపతులకు కేటీఆర్ పంపిన ఆత్మీయ కానుక'ను గూడూరు గ్రామ బి ఆర్ ఎస్ శాఖ అధ్యక్షుడు తాటాకర్ల ప్రభాకర్ అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, బి ఆర్ ఎస్ యూత్ ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ కళ్యాణ్, యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్, నాయకులు మహేష్, ఆంజనేయులు, వెంకటేష్, నితిన్, మహేష్ పాల్గొన్నారు. కేటీఆర్ నూతన వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐ.డి.ఓ.సి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 19( ప్రజాజ్యోతి):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం( నూతన కలెక్టరేట్ బిల్డింగ్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కార్యాలయం చుట్టూ చేపట్టిన మౌలిక సదుపాయాలను పర్యవేక్షించారు. వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. సూచనలు చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యంగా చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## అపెరల్ పార్క్ లో పరిశ్రమలు సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

### వస్త్ర ఉత్పత్తుల తయారీ పరిశీలన

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 19( ప్రజాజ్యోతి):** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో ఏర్పాటు చేసిన గ్రీన్ నీడిల్, టెక్స్ పోర్ట్ పరిశ్రమలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల్లో వస్త్ర తయారీ దశలను మొత్తం పరిశీలించారు. ఎక్కడికి ఎగుమతి చేస్తారో వివరాలు తెలుసుకున్నారు. వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఎంత మంది పనిచేస్తున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎన్ని గంటలు పని చేస్తారు? ఎంత వేతనం అందుతుంది? ఇక్కడి దాకా ఎలా వస్తారు తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అపెరల్ పార్క్ లో ఉన్న వీవింగ్ షెడ్లను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో కట్టారో చేనేత జౌళి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, తహసిల్దార్ మహేష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కవితను అరెస్ట్ చేయడం హేయమైన చర్య

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడుగుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్ టౌన్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అనితెలంగాణజాగృతిజిల్లాఅధ్యక్షుడు



గుంజపడుగు హరిప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని, అలియాస్ కార్మికులకి అవకాశం ఇవ్వాలని, సొంతంటి పథకం కచ్చితంగా అమలు చేయాలని, ఐటీ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కవిత సింగరేణి కార్మికుల పక్షాన పోరాటానికి సిద్ధపడి సింగరేణి భవన్ ముట్టడించారని తెలిపారు. ప్రభుత్వం పోలిసులను అడ్డం పెట్టుకోని ప్రజాస్వామ్య పద్దతిలో భవన్ ను ముట్టడి చేస్తే అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేశారని పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు కవిత ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## న్యాయవాదులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల పంపిణీ

**జమ్మికుంట, నవంబర్19 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు



సభ్యత్వ నమోదు చేసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ తెలిపారు. "రాష్ట్ర న్యాయవాదుల గుమస్తల సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా గుమస్తులకు ముఖ్యమైన ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు. హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, డెత్ బెనిఫిట్స్ సంక్షేమ కార్యక్రమాలకు వారు అర్హులు అవుతారని అందరూ సభ్యత్వం పొందాలని కోరారు. ఈ సభ్యత్వం ద్వారా గుమస్తుల సామాజిక భద్రత, వృత్తి పరమైన రక్షణ మరింత బలోపేతం అవుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఏరోళ్ళ రమేష్, వైస్ ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్, కోశాధికారి బాగోతం కుమారస్వామి, జాయింట్ సెక్రటరీ పిట్టల రాజేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండి రవీందర్ తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 19( ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దొమ్మటి నర్సయ్య మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ధైర్య సాహసాలతో ప్రధానమంత్రి పదవి నిర్వహించడం జరిగిందన్నారు ఎమర్జెన్సీ సమయంలో ఉక్కు మహిళగా పేరు పొందడం జరిగింది ప్రతి పేదవాడికి కూడు గుడ్డ ఇల్లు ఇవ్వాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం వైస్ చైర్మన్ రామ్ రెడ్డి ,నాయకులు చెన్ని బాబు ,షేక్ గౌస్ ,వంగ గిరిధర్ రెడ్డి, నంది కిషన్, బందారు బాల్ రెడ్డి, మండే శ్రీనివాస్ ,ఎండి ఇమామ్,కదిరి శ్రీనివాస్ గౌడ్ ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను విడుదల చేసి ,పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు**

**కొనరావుపేట: నవంబర్.19(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలంలో టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు పాల్గొని మాట్లాడుతూఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా నివేదిక వెలువరించకపోవడం అన్యాయమని, వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గత పరిచి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల తో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ అయినా ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే రిలీజ్ చేయాలని, జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనాన్స్, టి జి జి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు సరెండర్ లీవ్స్ తదితర పెండింగ్ బిల్లుల అన్నింటిని వెంట వెంటనే రిలీజ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన



హామీ మేరకు ఈ ప్రయత్నం జరగాలని కోరారు.అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రి ప్రైమరు తరగతులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు,జిల్లా కార్యదర్శి వంగ మల్లేశం,,మండల అధ్యక్షుడు గాలిపెల్లి సంతోష్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ప్రత్యక్ష ప్రసారం

**జమ్మికుంట, నవంబర్19 ( ప్రజాజ్యోతి ):** భారత ప్రధాని నరేంద్ర మోడీ తమిళనాడు కోయంబత్తూర్ వేదికగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 21వ విడతగ నిధుల విడుదల కార్యక్రమంను జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. కెవికె సీనియర్ సైంటిస్టు హెడ్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు ఈ పథకం ద్వారా మూడు విడతల్లో 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 సాయంగా అందిస్తూ నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు. దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ సదస్సును తమిళనాడు నేచురల్ ఫార్మింగ్ స్టేక్‌హోల్డర్స్ ఫోరమ్ 2025 నవంబరు 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తుందని. పర్యవరణానుకూల సాగు పద్ధతుల్నీ, ప్రధానంగా రసాయన ఎరువులకు చోటులేని వ్యవసాయ పద్ధతుల్నీ దీర్ఘకాల ప్రాతిపదికన ప్రోత్సహించడం ఈ సదస్సు ధ్యేయం అన్నారు..భారతదేశ వ్యవసాయ రంగానికి ఉజ్వల భవిష్యత్తును అందించడానికి ఆచరణీయ, రుతువుల ప్రభావాన్ని తట్టుకొనే, లాభసాటిగా ఉండే ప్రకృతి అనుకూల, పునరుత్పాదన ప్రధాన వ్యవసాయం దిశగా ముందుకు సాగడాన్ని వేగవంతం చేయాలనేది కూడా ఈ సదస్సు లక్ష్యం తెలిపారు. డాక్టర్ ఎల్ మహేష్ విస్తరణ విభాగ శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ.. అధిక సాంద్రత విధానం తో పత్తి సాగు చేస్తే తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడులు సాధించి



లాభాలు గడించవచ్చని ,దీనివల్ల ఎకరాకు30-40% అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ఇది సంప్రదాయ పద్ధతి కంటే లాభదాయకం అన్నారు. ఈ పద్ధతిలో, తెగుళ్ల ఉధృతిని నియంత్రించడం సులభం, పెట్టుబడి కూడా తగ్గుతుందని రైతులకు తెలిపారు.ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు అనగా సాధారణ ప్రత్తి సాగుకు భిన్నంగా మొక్కల మధ్య వరుసల మధ్య దూరం తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చే విధంగా నాటుకోవడం. జె విజయ్ సేద్య విభాగ శాస్త్రవేత్త, డి శ్రీనివాస్ రెడ్డి సస్య విభాగ శాస్త్రవేత్త యాసంగి లో వివిధ పంటల సాగు పైన, ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది ,వ్యవసాయ విద్యార్థిని విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఆధునికీకరణ , వ్యాపారాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం



**కరీంనగర్ టౌన్, నవంబర్ 19( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (%ఫీఓల%) సామర్థ్యవృద్ధి, డిజిటల్ ఆధునికీకరణ వ్యాపారాభివృద్ధిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకులుగా శ్రీనివాస్ భూసారపు, గ్లాస్నా సొల్యూషన్స్ సి ఈ ఓ నరేష్, టెక్నాలజీ నిపుణులు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.ఎఫ్ పి ఓ రిజిస్ట్రేషన్, ఫార్మ్- ఆన్‌లైన్ వినియోగం, మార్కెట్ లింకేజ్, వ్యాపార అవకాశాల రూపకల్పన, పి ఏ సి ఎస్ ప్రాంతీయ వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు అధ్యక్షత వహించారు.శిక్షణలో తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్, ఎన్ సి టి సి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ జయప్రకాశ్, జిల్లా సహకార శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.డిజిటల్ డాక్యుమెంటేషన్, సభ్యుల వ్యవస్థీకరణ, ఫైనాన్షియల్ మానిటరింగ్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ వంటి అంశాలను నిపుణులు వివరించారు.. కె డి సి సి బ్యాంకు నేతృత్వంలో, నాబార్డ్, ఎన్‌సీడీసీ, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ వంటి సంస్థల మద్దతుతో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు

# దేశ సమగ్రత కోసం,పేదరిక నిర్మూలన కోసం పాటుపడిన ఉక్కుమహిళ, ఇందిరాగాంధీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి**



**ముస్తాబాద్,నవంబర్ 19, ( ప్రజా జ్యోతి ):** మన తెలంగాణ ముస్తాబాద్ మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీమతి ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం,పేదరిక నిర్మూలన కోసం పాటుపడిన ఉక్కుమహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్నదేశ సంఘటితనికి ఇందిరా గాంధీ విశేష కృషి చేశారు..బ్యాంక్ ల జాతీయకరణ,ఆర్థిక సంస్కరణలు ఒక మైలురాయి గా నిలిచాయి.పేద ప్రజల సొంతింటి కల కు ఇళ్ల నిర్మాణం,పేదరిక నిర్మూలన ఇందిరా గాంధీ చేపట్టారు.దేశంలో రాజ భరణాలు రద్దు చేశారు.భూ సంస్కరణలు అమలు చేయడం సాహసోపేత నిర్ణయం.నేడు తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ పేరిట ఇళ్ల నిర్మాణం రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు. జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

**-అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు-సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి**

**-అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ -19:** వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గోన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**రామగిరి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలో భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకుని కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె సేవలను స్మరించుకున్నారు.రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబులా ఆదేశాల మేరకు రామగిరి టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెంటినారి కాలనీలోని శ్రీపాద ఐఎన్టియుసి భవన్ లో కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, మాజీ జెడ్పీటీసీ కొమురయ్య, మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి



మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధినవంబర్ - 19 (ప్రజా జ్యోతి):** కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపుకలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం హాజరయ్యారు.కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ జిల్లాలో 40 కిలోమీటర్ల మేర ఉందని వివరించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ, అటవీ శాఖ అనుమతి ఇతర పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**కొనరావుపేట: నవంబర్.19(ప్రజా జ్యోతి):** హుజరాబాద్ లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కోనరావుపేట మండల బిజెపి నాయకులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నూతన ఉత్సాహాన్ని నింపడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలనె లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు పార్టీ అధిష్టానం పిలుపుమేరకు మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారని మండల నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం పట్ల కోనరావుపేట శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఆత్మవిశ్వాసాన్ని స్పష్టం చేస్తుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కొనరావుపేట బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో వరి సాగు పై ఫీల్డ్ మేళా

**జమ్మికుంట,నవంబర్19( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లె లో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి పంట పై ఫీల్డ్ మేళా నిర్వహించారు. అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారం తో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో చేస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ తెలిపారు. పంటలలో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల అనుభవాలను ఈ సదస్సు లో రైతులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్, బీఆర్ఎస్ ఇంచార్జ్ మురళీధర్ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ కోమల,రాము, అశోక్ ,భార్గవి,శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లేష్

**గోదావరిఖని , నవంబర్ 19(ప్రజా జ్యోతి):** ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లేష్ ఎన్నికయ్యారు.బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి .ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం మొండెద్దుల మల్లేశ్,అసాల స్వామి పోటీ చేశారు.128 ఓట్లకుగాను 120 మంది ఓట్లు పొలయ్యాయి.మొండెద్దుల మల్లేశ్ కు 72 ఓట్లు రాగా అసాల స్వామి కి 48 ఓట్లు వచ్చాయి.దీంతో మల్లేష్ 24 ఓట్ల మెజార్టీతో స్వామి పై గెలుపొందారు.త్వరలోనే నూతన కమిటీని ఎన్నుకుంటామని మల్లేష్ తెలిపారు.ట్యాక్సీ అసోసియేషన్ సభ్యుల సమస్యల సాధన కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఓటు వేసి గెలిపించిన సభ్యులందరికీ మొండెద్దుల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే రాజ్ఠాకూర్ మక్కాన్ సింగ్ ను క్యాంపు ఆఫీస్ లో కలిశారు. ఎమ్మెల్యే మల్లేష్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసభ్యులుముస్కులకృష్ణ,బోగోజులబాపన్న,శ్రీనివాస్,ఎంజాలతిరుపతి,బేతిరవి,ఇరుగులవినోద్,మామిడి రాజయ్య,దుర్గం



మొగిలి,ఈద రాజమౌళి,బండ రాజయ్య,వేముల సాయి,బొంగోని తిరుపతి,జనగామ సాయి,అక్కెపల్లి శ్రీనివాస్,రామగిరి క్రాంతి,మధు,నంది రాకేష్,రావుల సతీష్,రౌతుచంద్రమౌళి,మాతంగిమల్లేశ్,బసానిసంతోష్,పొనగంటి శ్రీనివాస్,తోట మహేందర్,బొడ్డు సుమన్,రామగిరి శ్రీనివాస్,రాసపల్లిశంకర్,గౌరీమహేందర్,కర్రావులరామరాజు,తోటపల్లి సతీష్,మామిడి సాయి,గడవెన కుమార్,పులి నేతాజీ,పట్టా అనిల్కుమార్,బండసతీశ్,ఎండిఇంతియాజ్,ఎండి.మతీన్,యాసిర్,ఎస్ కే.జహంగీర్,ఎండి యూసఫ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నేత చల్మెడ

**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండల కిష్టంపేట గ్రామంలో అంబిరి లింగం ఇటీవల విద్యుత్ షాకు గురై మరణించగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సీనియర్ నాయకులు నరేష్, గోపాల్, రమేష్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.



# బీసీ రిజర్వేషన్లు 42 శాతం చట్టబద్ధత చేసే వరకు పోరాటం ఆగదు

**-రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు -మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీల సమావేశం**




**జమ్మికుంట, నవంబర్ 19 ( ప్రజాజ్యోతి ):** బీసీల హక్కులు బీసీలకే దక్కాలి, రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కుగా, కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా అమలు కావాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. హుజురాబాద్ మండలంలోని ఇంద్రానగర్ దినేష్ కన్వెన్షన్ లో మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో 'బీసీలు హక్కులు బీసీలకే దక్కాలి' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు చిరంజీవులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీల ప్రగతికి, సాధికారతకు రిజర్వేషన్లు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు స్థానిక సంస్థలు, చట్టసభలలో కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు...రిజర్వేషన్లు కల్పించేందుకు కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన నొక్కి చెప్పారు. కేవలం విద్యా, ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగాల్లో కూడా ఈ వర్గీకరణను అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. అన్ని స్థానాల్లో అన్ని వర్గాల మహిళలకు వారి జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమై పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలని చిరంజీవులు కోరారు.రిజర్వేషన్లు అనేది భిక్ష కాదని, ఇది బీసీల ప్రజాస్వామిక హక్కు అని ఆయన గట్టిగా చెప్పారు. తమ హక్కులను సాధించుకోవడానికి బీసీలంతా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం ద్వారానే రాజ్యాంగపరమైన రక్షణతో కూడిన రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అన్నారు. ఈ సదస్సులో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళి మనోహర్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు రంగు రాజేశం, జీవన్ కుమార్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, కార్మిక నాయకులు గుంటి సామ్రాజ్యం, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ముదిరాజ్, బీసీ సంఘం నాయకులు పొన్నగంటి మల్లయ్య, ఏబూసి శ్రీనివాస్, దేశిని కోటి, ఇంగిలే రామారావు, పూదరి రేణుక - శివకుమార్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రిజర్వేషన్లపై చట్టబద్ధత సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని వక్తలు స్పష్టం చేశారు.




## ఇందిరా గాంధీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళి



**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఇందిరమ్మ స్పూర్తితో నేడు ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చాటి చెప్పారు. ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

**చిగురుమామిడి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** చిగురుమామిడి మండల కేంద్రంలోని బొమ్మనపల్లిలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. తాటి పెళ్లి స్వరూప శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయి ప్రశాంత్ కన్నె స్వామి బంధుమిత్రులతో కలిసి తమ స్వగృహంలో బుధవారం శేషం నరసింహచార్యులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూల మాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి, ముందుగా గణపతి పూజతో ప్రారంభించి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి వివిధ రకాల పంచామృతాలతో, పూలు, పండ్లతో నైవేద్యం సమర్పించి 18 రకాల అభిషేకాలు గావించి, స్వామి వారికి ఆభరణాలను అలంకరించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. 18 మెట్లలో ఒక్కో మెట్టుకు ప్రత్యేక పూజలు ఆచరించారు. అయ్యప్ప నామస్మరణంతో ఈ ప్రాంతమంతా మారుమోగింది. నుస్తులాపూర్ మణికంఠ ఆర్కెస్ట్రా భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గురుస్వాములు కన్నెస్వాములతో పేటతుళ్ళి ఆటలు ఆడించి తన్మయత్వాన్ని పొందడం జరిగింది. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు, భక్తులకు అల్ప ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయిరాం స్వామి, కత్తుల రమేష్ గురుస్వామి, బొల్లి బొల్లి శ్రీనివాస్ గురు స్వామి, రంజిత్ స్వామి, కొంకట రవీందర్ స్వామి, కనకవ్వ స్వామి, బాలయ్య స్వామి, శ్రీనివాస్ స్వామి, రాజు స్వామి, నాగరాజు స్వామి, అనిల్ స్వామి, బిక్షపతి స్వామి, వేణు స్వామి, నరేష్ స్వామి, చందు స్వామి, మహిపాల్ స్వామి, బబ్బి స్వామి, నితిన్ స్వామి, ప్రణయ్ స్వామి, అభి స్వామి, ఆవుల శ్రీకాంత్ స్వామి, నాగర్ల కావ్య చందన స్వామి, పేరం హరిహర స్వామి, కొండ సాయి స్వామి, కొండ వంశీ స్వామి, బర్మవత్ శ్రీను స్వామి, పల్లె మీద కుమారస్వామి, పెనుగంటి రాజు స్వామి, నాగండ్ల బిక్షపతి స్వామి, ఈరల బిక్షపతి, మెడవేని రాజస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతోపేదలకు మేలు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- లబ్ధిదారులకు సహానిధి, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోపేదలకు మేలు చేకూరుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్, రూరల్, పట్టణ పరిధిలో మంజూరైన ముఖ్యమంత్రి సహానిధి, కల్యాణ లక్ష్మి చెక్కులనుప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూవేములవాడ అర్బన్ మండలానికి చెందిన 19 మంది, రూరల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, అర్బన్ మండల పరిధిలో 23 మంది లబ్ధిదారులకు 9.10 లక్షలు, పట్టణ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 12.87 లక్షలు, రూరల్ పరిధిలో 27 మంది లబ్ధిదారులకు 9. 97యి లక్ష చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారని, రాష్ట్రంలో వారు అమలు చేసినపథకాలునేటికిఅమలుఅవుతున్నాయనివెల్లడించారు.ఇందిర గాంధీ ఆలోనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారని, ఆనాడు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, అవి నేటికి కొనసాగుతున్నాయని, ప్రజా ప్రభుత్వంలో ఉచిత విద్యుత్తు,ఆర్టీసీ బస్ లో మహిళకు ఉచిత ప్రయాణం,500 సిలిండర్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు,ఏక కాలంలో రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్ జూరాల, శ్రీశైలం ప్రాజెక్టు, నాగర్జున సాగర్, ఓఆర్ఆర్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని, గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేశారన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని, రాష్ట్రంలో కేసీఆర్ 8 లక్షల కోట్లు అప్పులు చేశారని గుర్తుచేశారు.మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తానని మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు.ప్రజలకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇళ్ల లేనివారికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని, ఆనాడు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడు అండగా నిలబడుతున్నానని గుర్తు చేశారు.వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టణానాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మహిళా స్వశక్తి సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు.రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలోపేతంకు కృషి చేయాలి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు



**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలోపేతంకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగావేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండలం మానాల గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు మూకుమ్మడిగా బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిలు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులేనని ప్రకటించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతో రాష్ట్రంలో కొత్త శోభ వచ్చిందని, కేటీఆర్ అన్నట్లుగా ఉప ఎన్నిక రెండు సంవత్సరాల పరిపాలనకు రెపరెండం అన్నారు.పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయని, రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని స్పష్టమైందన్నారు.బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్ జూరాల ఓఆర్ఆర్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందన్నారు.గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేశారని పేర్కొన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు.మానాల గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశాం అని,మక్కల కొనుగోల్లో పోడు భూములపైపెసులుబాటుకల్పించామనివ్యాఖ్యానించారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, 200 యూనిట్లు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్ మహిళకు ఉచిత ప్రయాణం,ఆరోగ్య శ్రీ 10 లక్షలు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, సుమారు 60 వేల కోట్లు రైతులకు వివిధ రూపాలలో అందించడం జరిగిందన్నారు.ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు.ముదిరాజులకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కూనారం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

## మాజీ. ఎంపీపీ .గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 19. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కూనారం. గ్రామంలో గల. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. బుధవారం రోజున సందర్శించారు. ఆసుపత్రిలో గల. సమస్యలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే .నేను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి .సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు .పేర్కొన్నారు. ఆసుపత్రికి .వచ్చే రోగులకు. మెరుగైన .వైద్యం అందించాలని సూచించారు.

# రాజన్న హుండీ ఆదాయంరూ 2.03 కోట్లు

**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామికి భక్తులు గత 27 రోజులుగా



హుండీలో వేసిన ఆదాయాన్ని బుధవారంఅధికారులు లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదురూ .2,03,25,676, మిశ్రమ బంగారం 228 గ్రాములు, మిశ్రమ వెండి 14 కిలోల 300 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి పేర్కొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. ఈ లెక్కింపు నిర్వహణలోఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు,ఆలయ సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి పాల్గొన్నారు.

# వేగోళం సదయ్య గౌడ్ కు మరో అరుదైన గౌరవం

**సుల్తానాబాద్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్కు చెందిన ఏగోలపు కుమార్ గౌడ్



చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ సేవారంగంలో చేసిన విశిష్ట కృషికి గాను ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం%-%2025తో సన్మానింపబడ్డారు. విజయవాడ గాంధీనగర్లోని శ్రీ వేలిదండ్ల హనుమంతారాయ గ్రంథాలయం ప్రాంగణంలో అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 25వ వార్షికోత్సవ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సేవా కార్యక్రమాల ప్రాతిపదికన డాక్టర్ సదయ్య గౌడ్ను పురస్కార గ్రహీతగా ఎంపిక చేశారు.కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన విజయవాడ ప్రథమ మెట్రోపాలిటన్ ప్రత్యేక న్యాయమూర్తి దేవు నరసింహరావు, సర్వే-భూ రికార్డుల శాఖ ప్రాంతీయ సంయుక్త దర్శకుడు (కాకినాడ) చి.వి.ఎస్.ఎన్. కుమార్, వేదాంతం రామలింగ శాస్త్రి, హైకోర్టు న్యాయవాది శ్యామలదేవి, డాక్టర్ షర్మిల సంపత్ లు డాక్టర్ సదయ్య గౌడ్కు పురస్కారం, ప్రశంస పత్రం, బంగారు పతకాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు ఘణగళ్ల విజయ్కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూకరోనా విపత్కర సమయంలో చేపట్టిన సేవలు, గత ఇరవై ఒకేళ్లుగా నిరంతరంగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి నాకు పురస్కారం అందజేయడం ఎంతో గౌరవకరం తెలియజేశారు.డాక్టర్ సదయ్య గౌడ్ సన్మానంతో స్థానికులు పలువురు అభినందించారు.

# అధికారంలో ఉండగా ఏం పని చేయని వాళ్ళు ఎక్కువ మాట్లాడుతున్నారు

**ఎమ్మెల్యే .చింతకుంట .విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 19. ( ప్రజా జ్యోతి):** అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏం పని చేయని వాళ్ళు ఎక్కువ మాట్లాడుతున్నారని .ఎమ్మెల్యే చింతకుంట. విజయ రమణ రావు విమర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. రైతు భవన్ లో. ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా .రైతులకు ఆయిల్ ఫామ్ పంటపై .అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ. ప్రతిపక్ష పార్టీలు మాట్లాడే మాటలు ప్రభుత్వానికి .సూచనలు .ఇచ్చే విధంగా ఉండాలి తప్ప రాజకీయాల కోసం అనవసరమైన మాటలు మాట్లాడొద్దని .సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం .రైతుల కష్టాలు తెలిసిన ప్రభుత్వమని. రైతుల కొరకు ఎల్లవేళలా పాటుపడుతుందని .అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు. రైతుల గురించి పట్టించుకోని వాళ్ళు. ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నారని ఇది రైతులు గమనించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల తక్కువ పెట్టుబడి తో. ఎక్కువ లాభాలను. గడించవచ్చని .రైతులకు



సూచించారు పంట మార్పిడి విధానంతో .భూములు సారవంతంగా .ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ గోపగోని. సారయ్య గౌడ్. సింగిల్ విండో చైర్మన్ చదువు. రామచంద్రారెడ్డి. కాంగ్రెస్ పార్టీ. మండల అధ్యక్షుడు గా జన వేణసదయ. వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్. సబ్బని రాజమల్లు. ఏవో నాగార్జున. ఏ ఈ ఓ లు. మాజీ ప్రజా ప్రతినిధులు. రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# మొట్ట మొదటి ప్రధానిగా ఇంద్ర గాంధీ దేశానికిఎంతో సేవ చేశారు

**ఎం.ఎల్.ఎ. చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 19. (ప్రజా జ్యోతి):** మొక్క మొదటి భారత ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధీ .దేశానికి ఎంతో సేవ చేసిందని .ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. కొనియాడారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. గల రైతు భవన్ లో. బుధవారం రోజున. ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆమె ప్రధానిగా. దేశానికి చేసిన సేవలను .పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో. మాజీ. ఎంపీపీ. గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ. సదయ్య. సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం



శివరామకృష్ణ. మాజీ. ఎంపీటీసీలు. పొట్యాల. మొండయ్య. బంగారు రమేష్ లావణ్య. మాజీ .సర్పంచ్లు. మాదాసి సతీష్. కోమల మల్లమ్మ. ఆ రెల్లి సుజాత రమేష్. మాజీ ప్రజా ప్రతినిధులు .కాంగ్రెస్ పార్టీ. నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాష్టకురస్తులకు. ఇంటి స్థలం తో పాటు ఇండ్లు మంజూరు చేపిస్తా

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హామీ**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 19. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .గల మాస్టా కులస్తులకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ .పథకంలో ఇండ్లు మంజూరు .చేస్తానని మాస్టర్ కులస్తులకు ఎమ్మెల్యే చింతకుంట. విజయరమణారావు. బుధవారం .రోజున హామీ ఇచ్చారు. మాస్తి కులస్తులు. ఆయనకు వినతి పత్రం అందజేయడంతో. స్పందించిన ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. మాస్తి కులస్తులు .కాంగ్రెస్ పార్టీ నాయకులు .తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు

# నిర్వహించిన జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్

**జగిత్యాల రూరల్,నవంబర్19, ప్రజాజ్యోతి**

జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి గ్రామంలో 2025 నవంబర్19 బుధవారం రోజున ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాటిపల్లి గ్రామంలోని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారుశారీరక, మానసిక ఆరోగ్యంతోనే విద్యార్థులు విద్యలో రాణించవచ్చని ఐఎంఏ జగిత్యాల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ డియంహెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం రోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తాటిపల్లి గ్రామంలో ఐఎంఏ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాలికలకు అనీమియా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని ముఖ్యంగా బాలికలలో రక్తహీనత



సంబంధిత సమస్యలు లేకుండా ఆరోగ్య పరిరక్షణ జరగాలని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల 62 మంది బాలికలకు అనీమియా పరీక్షలను నిర్వహించారు ఇందులో దాదాపు 43 మంది విద్యార్థినులకు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఒక మాసం సరిపడు మందులను అందించారు ఈ వైద్య శిబిరంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కోటగిరి స్వరూప, మరియు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సెల్ పాయింట్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

**- అధ్యక్షుడిగా కోనమ్మగారి రాము ఏకగ్రీవం**



**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడ సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగాఅధ్యక్షుడిగా కోనమ్మగారి రామును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా పబ్బ ప్రవీణ్ ఉపాధ్యక్షులుగా అంబటి మహేష్, నేరెళ్ళ సాయి, కోశాధికారిగా నాగుల వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా తాటికొండ శ్రీనివాస్, చేపూరి ప్రణవ్, సాదిక్, బత్తిని సంతోష్ లు నియామకం అయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఏదిగ తిరుపతి, దొబ్బెటి సంతోష్, ఎం సాయి, బి సురేందర్, షఫీ, పెంట రాజు, సలహాదారులుగా మంచల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, ఎళ్ళ మల్లేశంలను ఎన్నుకున్నారు.

# పట్టా భూముల లోకి వచ్చి చేరిన మిడ్ మానేర్ నీళ్లు

**- పరిశీలించిన వ్యవసాయ కమిటీ మాజీ ఏయంసి డైరెక్టర్ బండారి శ్రీనివాస్**



**వేములవాడ రూరల్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** సంకేపల్లి లో పట్టా భూముల లోకి మిడ్ మానేర్ బ్యాకు వాటర్ రావడంతో భారీగా పంట నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసినారు. రైతులను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నీటి పాలయ్యి రైతులు ఆవేదన చెందుతున్నారని వేములవాడ అర్బన్ మండల బీ ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం సంకేపల్లి లో నీట మునిగిన పంట పొలాలను వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ మిడ్ మానేరు బ్యాక్ వాటర్ తో పంట నష్టపోయి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకుని వెంటనే నీటిని కిందికి వదలాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండారి శ్రీనివాస్ మాజీ ఏయంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్,నాగులరాము,ఎల్లయ్య,బాలయ్య,పర్శరామ్, నాగరాజు,మహేష్, రాజమల్లయ్య,సతీష్, రాజమల్లయ్య, డి. కనుకయ్య ఉన్నారు.

# మెరుగైన సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు

**- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**

**మెట్ పల్లి, నవంబర్ 19, ప్రజాజ్యోతి :**



ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో మహదేవ్ ఆసుపత్రి ప్రారంభం జరగగా ఆసుపత్రి వైద్యులు దీపక్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కి ఆస్పత్రి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ... కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజలకు అందించడానికి నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# దేవ్ జీ పోలీసుల అదుపులోనే ఉన్నారా?

## - సోషల్ మీడియాలో వేడి చర్చ - కుటుంబంలో ఆందోళన

**కోరుట్ల నవంబర్ 19,ప్రజాజ్యోతి**
ఏపీ మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్‌లో మావోయిస్టు అగ్ర నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడు మడావి హిడ్మా మృతి చెందడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సెక్రటరీగా పనిచేస్తున్న జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ పోలీసుల అదుపులోనే ఉన్నారని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే దేవ్ జీకి ప్రొటెక్షన్‌గా ఉన్న తొమ్మిది మంది సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారన్న సమాచారం బయటకు రావడంతో కుటుంబ సభ్యుల ఆందోళన మరింత పెరిగింది. అతడిని కూడా ఎన్‌కౌంటర్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఊహాగానాలు సోషల్ మీడియా వేదికగా వెల్లువెత్తుతున్నాయి.

**- అరెస్టు చేసి ఉంటే కోర్టులో హాజరు పరచాలి**

**- సోదరుడు తిప్పిరి గంగాధర్**

దేవ్ జీ సోదరుడు తిప్పిరి గంగాధర్ మాట్లాడుతూ తిరుపతి ఇంటి నుంచి వెళ్లి 42 ఏళ్లు అవుతోంది. అతడిని మళ్లీ చూడాలని కుటుంబం ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తోంది. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో వచ్చే వార్తలు మమ్మల్ని కలవరపెడుతున్నాయి. అతడు నిజంగానే పోలీసుల అదుపులో ఉంటే వెంటనే కోర్టులో ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి కోరారు.ఆపరేషన్ కగార్ ప్రారంభమైనప్పటి నుంచి తిరుపతి ఇంటికి చేరి సాధారణ జీవనంలో అడుగుపెట్టాలని కుటుంబం కోరుతూ వస్తోంది. ఆయన తమ్ముడి కూతురు తిప్పిరి సుమ కూడా సోషల్ మీడియా ద్వారా పెదనాన్న%ా% ఇంటికి వచ్చేయండి అంటూ బహిరంగ లేఖ రాయడం కుటుంబ ఆవేదనను మరింత స్పష్టం చేస్తోంది.సోషల్ మీడియాలో వేగంగా మారుతున్న ఈ ప్రచారంపై అధికారిక సమాచారం వెలువడనప్పటికీ, దేవ్ జీ కుటుంబంపై మాత్రం ఆందోళన ముసిరివుంది.

# కోరుట్ల మున్సిపాల్టీ వాహనాల వినియోగంపై ఆర్‌టీఐ

**కోరుట్ల నవంబర్ 19 ప్రజాజ్యోతి**
కోరుట్ల పురపాలక సంఘంలో వాహనాల వినియోగం, ఇంధన ఖర్చులు, బిల్లుల విధానంపై పూర్తిస్థాయి స్పష్టత ఇవ్వాలని కటుకం.చంద్రశేఖర్ అనే ఔత్సాహికుడు బుధవారం ఆర్‌టీఐ దరఖాస్తు ద్వారా అధికారులను కోరారు. సమాచార హక్కు చట్టం%-%2005 ప్రకారం సమర్పించిన ఈ విన్నపం మున్సిపాల్టీ వ్యవహారాలపై కొత్త చర్చకు తావిస్తోంది.

**- వాహనాల సంఖ్య**

**- ఇంధన వాడకంపై లెక్కలు చెప్పాలంటూ**

దరఖాస్తుదారు కటుకం చంద్రశేఖర్, 2025 జూన్ 27 నుంచి మున్సిపల్ కమీషనర్ గా రవిందర్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి తాము అడిగిన వివరాలు కావాలని విన్నవించుకున్నారు.మున్సిపాల్టీ వద్ద ప్రస్తుతం ఎన్ని వాహనాలు ఉన్నాయో, వాటి వినియోగానికి 2025 జూన్ 27 నుంచి ఇప్పటివరకు ఎంత పెట్రోలు, డీజిల్ వాడారో పూర్తి లెక్కలతో వెల్లడించాలని అభ్యర్థించారు. ప్రతి వాహనానికి జరిగిన మరమ్మత్తుల వివరాలు, ఖర్చుల రికార్డులను కూడా అందించాలని చెప్పారు.

**- మాన్యువల్ బిల్లులపై సందేహం వివరణ కోరుతూ**

ఇంధన కొనుగోలుకు కంప్యూటర్ బిల్లులు అందుబాటులో ఉన్నప్పటికీ, మున్సిపాల్టీ ఎందుకు మాన్యువల్ బిల్లులనే తీసుకుంటుందో స్పష్టత ఇవ్వాలని దరఖాస్తులో ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ అధికారులు ఏ ప్రక్రియను అనుసరిస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**- ట్రాక్టర్లు, ఆటోలు, స్వీపింగ్ మెషిన్ల లెక్కలు తెలియాలి.!**

పురపాలక సంఘం వద్ద ఉన్న ట్రాక్టర్లు, ఆటోలు, స్వీపింగ్ మెషిన్లు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన లెక్కలు ఇవ్వాలని ఆయన కోరారు.

పట్టణ శుభ్రత, చెత్త నిర్వహణలో కీలకమైన ఈ వాహనాల లభ్యతపై వివరాలు తెలియకపోవడంతో పౌరుల్లో సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఆర్‌టీఐకి సంబంధించిన సమాధానాలను పారదర్శకంగా ప్రకటించాలని చంద్రశేఖర్ కోరారు.

# డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**మాల మహానడు సభ్యులు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ**



**జగిత్యాల రూరల్, నవంబర్19, ప్రజాజ్యోతి**
జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో అగ్రవర్ణాల కుల అహంకార వర్ణవ్యవక్షతతో డ్రైనేజ్ మురికి కాలువ నీటిని మాల కులం ఇండ్లలోకి వచ్చే విధంగా అగ్రవర్ణ కులాల వారు ఎవరి ఆదేశాలను పట్టించుకోకుండా రోడ్డులు తవడమే కాకుండా మాలలపై దాడికి ప్రయత్నించినారు ఇట్టి విషయాన్ని అడ్డుకున్న మాలకులస్తులు వారిని చంపేస్తామని బెదిరించినారు ఇట్టి విషయమై జిల్లా మాల సంఘం అధ్యక్షులు కారంగుల వసంతరావు మరియు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ కలెక్టర్ ని కలిసి వారిపై చర్య తీసుకోవాలని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామ సంఘం అధ్యక్షులు మరియు మాల కులస్తులు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఆక్టివిటీ ప్రోగ్రాం

**జగిత్యాల టౌన్, నవంబర్ 19**



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్లో 2025 నవంబర్19 బుధవారం రోజున సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సైన్స్ ఆక్టివిటీ ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, కొత్త ఆవిష్కరణలు చేయాలన్న ఆసక్తిని రగిలించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ఆకర్షణీయంగా ఏర్పాటు చేశాము అని పాఠశాల డైరెక్టర్ హరి చరణ్ రావు అన్నారు డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు మాట్లాడుతూ, శాస్త్రం కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదు అది మన రోజువారీ జీవితంలో జరుగుతున్న ప్రతి సంఘటనలో ఉంది అని అన్నారు.విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పరిశోధనాత్మక దృక్పథం పెంపొందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై అవగాహన

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098

**మెట్ పల్లి, నవంబర్ 19, ప్రజాజ్యోతి:**




మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గర్ల్స్ హై స్కూల్, ఉర్దూ మీడియం, ఎన్ యు పి ఎస్ స్కూళ్లలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ, జిల్లా బాలల పరిరక్షణ విభాగ%శీ% మరియు అంగన్వాడి సూపర్వైజర్ అందరూ కలిసి బాల్య వివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం - 2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పరిశీలకులు ప్రతిభ, స్కూల్ హెడ్మాస్టర్, కాంతార, అంగన్వాడీ టీచర్, నజీమా,పద్మ, శ్రీదేవి, సి హెచ్ విజయ లక్ష్మి, చైత్ర, విజయలక్ష్మి ఏఎన్ఎం, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# యువకుడి బ్యాగ్ మిస్సింగ్

# పాస్‌పోర్ట్ కోసం ఆందోళన

**కోరుట్ల నవంబర్ 19 ప్రజాజ్యోతి**




హైదరాబాద్ నుంచి కోరుట్లకు వస్తున్న బస్సులో ఓ యువకుడి బ్యాగు మాయమైంది. గల్ఫ్ వెళ్లేందుకు సిద్ధమవుతున్న అతనికి అసలైన ఇబ్బంది ఇప్పుడు మొదలైంది. కోరుట్ల పట్టణానికి చెందిన విజయ్ అనే యువకుడు హైదరాబాద్ నుంచి కోరుట్లకు శుక్రవారం రాత్రి బస్సులో ప్రయాణిస్తున్నాడు. బస్సు బాగా రద్దీగా ఉండడంతో లగేజీని సీట్ ‘పైనున్న స్టీల్ ర్యాక్’లో పెట్టుకున్నాడట. ప్రయాణమంతా నిద్రలో ఉండటంతో, బ్యాగ్ ఎప్పుడు ఎక్కడ పోయిందో తాను గమనించలేకపోయానని చెప్పారు.

**- పాస్‌పోర్ట్, ఆధార్‌తో పాటు ముఖ్య పత్రాలన్నీ.!**

మిస్సైన బ్యాగ్‌లో పాస్‌పోర్ట్, ఆధార్ కార్డు, గల్ఫ్ వెళ్లడానికి అవసరమైన కొన్ని విలువైన ఒరిజినల్ పత్రాలు కూడా ఉన్నాయని చెప్పారు. ‘ఇప్పుడు ఆ పత్రాలు తిరిగి పొందకపోతే తన ప్రయాణం ఆగిపోతుందని విజయ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ఎవరికైనా దొరికితే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**

బ్యాగ్ ఎక్కడైనా కనిపించినా ఎవరికైనా చేతికి చిక్కినా తనకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా దొరికితే ఈ 8897666309 నెంబర్‌లో సంప్రదించండని అభ్యర్థించారు.

# కొడిమ్యాలలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**కొడిమ్యాల,నవంబర్ 19,(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరి నారాయణ,మహిపాల్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,గాజుల అజయ్,పర్లపల్లి ప్రసాద్,తాళ్లపెల్లి అంజయ్య,చిర్ర చింటూ,రవి,బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వమే నా శ్వాస

- తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాంలి
- పంచాయతీల అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే - కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు
- బీజేపీకి ఓటేసి గెలిపిస్తేనే పంచాయతీలు బాగుపడతాయి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 19( ప్రజాజ్యోతి)**

ఎవరేమనుకున్నా హిందుత్వం మాట్లాడుతూనే ఉంటానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుండ బద్దలు కొట్టారు. నా నోటి నుండి హిందుత్వం ఆగిపోయిందంటే అదేరోజు నా శ్వాస ఆగిపోయినట్లేనని స్పష్టం చేశారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆ పైస్థాయి నాయకుల సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర సంఘటనా మంత్రి చంద్రశేఖర తివారీ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కరీంనగర్ ఇంఛార్జీ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ హిందుత్వ నినాదాన్ని గడప గడపకూ తీసుకెళ్లి తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని స్పష్టం చేశారు. "పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ లో ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారన్నారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అట్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడకుండా ఎందుకు ఉండాలి? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడిందంటే దానికి కారణం హిందుత్వమే. జీహెచ్ఎంసీలో 4 కార్పొరేటర్లుంటే... 48 స్థానాలను గెలిచామంటే దానికి కారణమూ హిందుత్వమే. కరీంనగర్ లో నేను ఎంపీగా గెలిచానంటే హిందుత్వమే కారణమని గల్లా ఎగరేసుకుని చెబుతా"అని తెలిపారు. నరేంద్రమోదీ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికలొస్తే మసీదుల్లో ఇమామ్, మౌలానాలంతా ముస్లింలందరితో ప్రతిజ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేయిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ వైఫల్యాలపై రూపొందించిన 'కరపత్రం'తోపాటు సంతకాల సేకరణ పత్రాలను విడుదల చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనా, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలపై ఈనెల 26న కరీంనగర్ పార్లమెంట్ పరధిలో ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేస్తామని ప్రకటించారు.. 15వ సంఘం నిధులు, ఎంపీ లాడ్స్, జాతీయ ఉపాధి హామీ, సడక్ యోజన సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ కేంద్రమే నిధులిస్తోందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నం. కేంద్ర నిధులతోనే ఆయా రంగాల అభివృద్ధి జరుగుతోందన్నారు. హుజూరాబాద్ లో స్టేడియం కోసం రూ. 10 కోట్లు విడుదల చేయబోతున్నామన్నారు. తెలంగాణకు సీఐఆర్ఎఫ్ కింద రూ. 1200 కోట్లు తీసుకొస్తే... అందులో రూ. 500 కోట్లను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనా వైఫల్యాలు, బీఆర్ఎస్ 10 ఏళ్ల వైఫల్యాలను వివరిస్తూ కరపత్రం రూపొందించామని,కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 26 నుండి 'సంతకాల సేకరణ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. ఈనెల 26న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మీ మీ పోలింగ్ బూత్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందించి 'సంతకాల సేకరణ' చేయాలని కోరారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని కాంగ్రెస్ సంబురపడుతున్నారని పేర్కొన్నారు. హిందుత్వ వాదంతో గడపగడపకూ తిరుగుతా. తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని తెలిపారు.

# అస్తవ్యస్తంగా డబ్బులు రోడ్డు నిర్మాణం

**రెండు ఇంచులు కూడా లేని లాల పల్లె బీటీ రోడ్డు**

**అధికారుల పర్యవేక్షణలోపమే కారణం అంటున్న గ్రామ ప్రజలు**



**ఎలిగేడు నవంబర్ 19( ప్రజాజ్యోతి)**

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి . బీటీ రోడ్డు మంజూరైనప్పటికీ బీటీ రోడ్డు. రాత్రి రాత్రి కే అధికారుల పర్యవేక్షణ లేకుండా రాత్రి తారు వేశారు పూర్తిగా నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టారని ఎలిగేడు మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలిగేడు మండలం లాలపల్లి నుండి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల వరకు నిర్మాణం ఉన్నప్పటికీ. అధికారుల పర్యవేక్షణ లేకుండానే బీటీ రోడ్డు నిర్మాణం చేశారని. అధికారుల పర్యవేక్షణ లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. బుధవారం గ్రామ టిఆర్ఎస్ నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించి రోడ్డు నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి మీదనే రోడ్డు నిర్మాణం చేపట్టడం కాకుండా కంకర కూడా లేదని ఎద్దు తొక్కితే పగిలిపోయేలా రోడ్డు ఉందని నాసిరక బీటీ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పనులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్రావు, బాపయ్య, పోచాలు, వినోద్ ,టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ మండలంలో స్పెషల్ ఎక్సైజ్ పార్టీ అధికారుల తనికి

**కల్లు తనిఖీలో ఎటువంటి కల్తీ లేదని నిర్ధారణ..**

**బీర్‌పూర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**



బీర్ పూర్ మండలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఎక్సైజ్ పార్టీ అధికారుల ఆధ్వర్యంలో కల్లు తనిఖీ చేశారు. మండలంలోని కొల్వాయి గ్రామంలో కల్లు మండవలలో కల్లు షాంపిల్స్ సేకరించి ప్రయోగాత్మకంగా తనిఖీ చేసి పరీక్షించరు. తనిఖీలలో ఎలాంటి మత్తు పదార్థాలు కల్లులో కలవలేదని నిర్ధారించారు. ఎక్సైజ్ అధికారులు కల్లు తనికి తర్వాత నిర్ధారణ చేస్తూ ఆరోగ్యానికి హాని చేసే మత్తు పదార్థాలను వినియోగించకుండా నిరంతరంనిగా ఉంచి తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. కోల్వాయి గౌడ సంఘం కుల పెద్దమనిషి పెద్ద గౌడు రామచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ బృందంతో పాటు అన్ని కల్లు మండవలు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెద్దగౌడ్ రామచంద్రం మాట్లాడుతూ మండలంలో కోల్వయి గ్రామంలో ఎటువంటి కల్తీ లేని శుద్ధమైన కళ్ళను గౌడ కులస్తుల ద్వారా సేకరిస్తున్నామని, ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని మత్తుపదార్థాలకు బానిస కాకుండా శుద్ధమైన ఆరోగ్యాన్ని కలగజేసే ఈతకల్లు తాటికల్లు, సేవించడం మంచిదని బుధవారం ఎక్సైజ్ పార్టీ తనిఖీ ద్వారా తమ గ్రామంలో శుద్ధమైన ఎటువంటి కల్తీ లేని కల్లు అందిస్తున్నట్టు నిర్ధారణ జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎ మజీద్ ఎస్ఐ, మరియు సిబ్బంది జాన్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ గోరి, వినయ్, రజిత, కానిస్టేబుల్స్ మరియు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న చలి..పులి

**బీర్‌పూర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**

గత పది రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోతున్నాయి..చలి తీవ్రత పెరుగుతూ వస్తోంది. సాయంత్రం ఐదు గంటల నుంచే చలిగాలులు వీస్తున్నాయి. రాత్రివేళ చలితీవ్రత పెరుగుతోంది. ఉదయం భానుడు ఉదయించినా పొగమంచు తొలగిపోవడం లేదు. వాహనదారులు లైట్ల వెలుగుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. డాక్టర్లు సైతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చలి నుంచి రక్షణ కోసం ప్రజలు స్వెట్టర్లు, రగ్గులు కొనుగోలు చేస్తున్నారు. చలితీవ్రతతో స్వెట్టర్లు వేసుకొని కొందరు పాదా చారులు, వాహనదారులు, మరియు రోడ్ల వెంబడి మంటలు కాగుతూ ప్రజా జ్యోతి కెమెరాకు కనిపించారు. బీర్ పూర్ మండలంలో చలితీవ్రత ఒక్కసారిగా పెరిగింది. కూర్చున్న చోటనే ప్రజలను గజగజ వణికిస్తోంది. పలుచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీల వరకు పడిపోగా, సాయంత్రం ఐదు గంటలకే గడ్డకంటే చలి చంపేస్తోంది. రాత్రి 7 గంటల నుంచే వీధులు నిర్మానుష్యంగా మారిపోయే పరిస్థితి నెలకొంది. రోజువారీ జీవనం స్తంభించి పోతుంది.

**కూలీలు, కులవృత్తుల వారి పరిస్థితి దారుణం**

మండలంలో రాత్రిపూట పని చేసే హమాలీలు చలికి వణికిపోతూ భారమైన బస్తాలను మోసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బీర్ పూర్ నుండి జన్నారం సైడ్ వెళ్లే వారికి మరియు బీర్ పూర్ నుండి జగిత్యాల వెళ్లి తదితర ప్రాంతాల్లో తెల్లవారు జాము నుంచి పొగమంచు కమ్ముకోవడంతో కూలీలు పని స్థలాలకు, చేరుకునేంతవరకు చలితో ప్రయాణం చేస్తున్నారు. రాత్రి వేళలో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు చలిలో వణుకుతూనే వెళ్తున్నారు. చలి మంటలతో పడిపోతున్న ఉష్ణోగ్రతలను తట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వేకువ జామున వాకింగ్కు యువకులు, పాడి రైతులు, పాల వ్యాపారులు చలిని లెక్కచేయకుండా తమ పనులను చేస్తుండటం కష్టసాధ్యమైపోయింది.

